క్లుప్తంగా

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

తాడూరు: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎంపీటీసీ రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని పాపగల్‌లో పెండింగ్‌లో ఉన్న మోటర్లు, డ్రెయినేజీలు, సీసీ రోడ్ల పనులను ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి సహకారంతో పూర్తి చేస్తామన్నారు. గ్రామంలోని ఈద్గా, అంగన్‌వాడీ, హనుమాన్ దేవాలయాల దగ్గర ఉన్న విద్యుత్ మోటర్లు మరమ్మతు చేశామన్నారు. ఎస్‌ఎఫ్‌సీ నిధుల ద్వారా తాగునీరు బోర్‌ల వద్ద మోటార్లు మరమ్మతు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రతాప్‌రెడ్డి, కృష్ణారెడ్డి, లింగం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



తెలకపల్లి: మహిళలు ఆర్థికంగా ఎదగాలని శ్రీనిధి రికవరి బీపీఎంలు అరుణాదేవి, సుధాకర్‌లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో వీఓఏలు, సీసీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరామహిళా శక్తి పథకంలో బ్యాంకులింకేజీ కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ సమైక్య రికవరి ద్వార అవగాహన కల్పించారు. 30 రోజుల కోడి పిల్లలకు రూ.85 నుంచి రూ.100ల చొప్పున తీసుకొని రెండు నెలలకు తిరిగి వాటిని అమ్ముకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరు కూడ తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తూ రుణాల ద్వారా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నిరంజన్, సీసీలు నరసింహ, సుజాత, నిరంజన్, మల్లేష్, కాజాజి, జగదీష్‌బాబు, అరుంధతి, విజయ, భార్గవి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్షుడిగా కమలాకర్ రావు

చారకొండ: హైదరాబాద్‌లో నిర్వహించిన పీఆర్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం మంగళవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు కమలాకర్‌రావును పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియెట్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమలాకర్ రావు ఎన్నికపై పీఆర్టీయూ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

కేవీపీఎస్ నాయకుల నిరసన

కల్వకుర్తిరూరల్: పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, మల్లయ్య మాట్లాడుతూ యుద్ధానికి వ్యతిరేకంగా అందరు నడుం బిగించాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, ఆంజనేయులు, బాల్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

పదవీవిరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం

మన్ననూర్: గిరిజన కో–ఆపరేటివ్ సంస్థ (జీసీసీ)లో పదవీవిరమణ పొందిన సేల్స్‌మెన్లను పూరి సాయిబాబు, శ్రీనివాసులును ఆ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. బ్రాంచి మేనేజర్ సంతోష్ కుమార్, మాజీ ఎంపీటీసీ రహీం, సంస్థ విశ్రాంత ఉద్యోగులు వెంకటరమణ, వెంకటేశ్వర్లు, సత్యానారాయణ, జీసీసీ సంస్థ అకౌంటెంట్ రూప్లా నాయక్, సేల్స్‌మెన్ల్ రాములు, శివనారాయణ, హన్మంత్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కల్వకుర్తిరూరల్: మండలంలోని తురుకలపల్లి గ్రామానికి చెందిన బాలమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సమకూర్చిన రూ.3 వేలను బాధిత కుటుంబానికి గ్రామస్తులు అందజేశారు.

సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు



చారకొండ: మండల కేంద్రంలోని గ్రామ శివారులోని సారా స్థావరాలపై మంగళవారం ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. దాడుల్లో 600 లీటర్ల బెల్ల ఊటను ధ్వంసం చేశారు. 15 లీటర్ల సారా, 20 కేజీల నల్ల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. ఒకరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రాజ్యలక్ష్మి, సృజన, సిబ్బంది రఘు, నార్య, పరశురాం, మాధవి, తిరుపతి రెడ్డి, అనూష తదితరులు ఉన్నారు.



కొల్లాపూర్‌లో..



ఉప్పునుంతల కేదారేశ్వరాలయంలో ..



అచ్చంపేట వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో..



కల్వకుర్తిలో బాలాత్రిపురసుందరిదేవిగా..



తెలకపల్లిలో..

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

సాక్షి, నెట్‌వర్క్: శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6వ రోజు మంగళవారం అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. హోమాలు, అన్నదానాలు, కుంకుమార్చనలు చేశారు. అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండపాల ఎదుట కోలాటాలు ఆడారు. పలు గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అచ్చంపేట శ్రీచక్ర సహిత వాసవీకన్యకా పరమేశ్వరి ఆలయంలో లక్ష్మీవెంకటేశ్వర స్వామిగా అలంకరించారు. కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, లింగాల, వెల్దండ, తెలకపల్లి, అమ్రాబాద్, ఉప్పునుంతలలో మహాలక్ష్మిదేవిగా, తాడూరులో అన్నపూర్ణాదేవిగా దర్శనం ఇచ్చారు. అచ్చంపేటలో రూ.11,11,111లు, కల్వకుర్తి హనుమాన్ నగర్ పోచమ్మ దేవాలయ ఆవరణంలో రూ.10,01,116 లక్షలతో అలంకరించారు.



వెల్దండ మండలం కుప్పగండ్లలో అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు



కోడేరులో..



కల్వకుర్తి హనుమాన్‌నగర్ కాలనీలో మహాలక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు



అచ్చంపేట భక్త మార్కండేయ ఆలయంలో..



పెంట్లవెల్లిలో



అచ్చంపేటలో పూజలు చేస్తున్న మహిళలు



తెలకపల్లిలో దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

అచ్చంపేట: మార్కెట్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.మంగళవారం అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఉప్పునుంతల రోడ్డులో నిర్మించిన నూతన దుకాణాల సమూదాయాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తోందన్నారు. రైతులు పండించిన పంటలకు క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. మార్కెట్ యార్డులో రైతులకు కావాల్సిన వసతులు, సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ వైస్ చైర్మన్ వెంకటయ్య, డైరెక్టర్లు గోపిరెడ్డి రమేష్‌రెడ్డి, మల్లారెడ్డి, కొరివి చంద్రశేఖర్, ఎ.గోపాల్‌రెడ్డి, కటకం రఘురాం, నర్సయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పిస్తాం

బల్మూర్: ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని నర్సాయపల్లికి అచ్చంపేట డిపో నుంచి బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులు, గ్రామస్తులు, పార్టీ నాయకులతో కలిసి అచ్చంపేట నుంచి నర్సాయపల్లి గ్రామానికి బస్సులో ప్రయాణించారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను సన్మానించారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, గిరివర్ధన్‌గౌడ్, నర్సింగ్ రావు, ఖదీర్, దేశ్యానాయక్, శంకర్‌నాయక్, వెంకట్రామ్‌నాయక్, లాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వంశీకృష్ణను సన్మానిస్తున్న నర్సాయిపల్లి గ్రామస్తులు

ఉపాధి పనులపై సన్నాహక సమావేశం



పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం 2025–26వ సంవత్సరంలో ఉపాధిహామీ పథకం పనుల గుర్తింపు, ప్రణాళికాపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ నాగేందర్, కోడేరు ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్లు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పనుల గుర్తింపు చేయుట కోసం ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించుకొని పనులను గుర్తించాలని సూచించారు. గ్రామాల్లో నాటిన ప్రతి మొక్కల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల పొలాలో కాంపొండ్ కందకాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో పీఓటీలు దేవేందర్, రవిరాజు, మోహనకృష్ణ, మధు, ఏపీఓ మంజుల పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ



కొల్లాపూర్: తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని కొల్లాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్ ఆర్‌వీఎస్ఎస్ మిధున్‌తేజ, జ్యోత్స్న గుంటిలు అన్నారు. మంగళవారం కోర్టు ఆవరణలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మకు సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. మెజిస్ట్రేట్‌తో పాటు, మహిళా న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు బతుకమ్మ ఆడారు. మన సంస్కృతి, సంప్రదాయాలపై భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్ ఏర్పాటులో కేవీపీఎస్ కీలక పాత్ర

నాగర్‌కర్నూల్(బిజినేపల్లి): ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటులో కేవీపీఎస్ కీలక పాత్ర పోషించిందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న అన్నారు. మంగళవారం బిజినేపల్లి మండల కేంద్రంలో కేవీపీఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ సాధించిన ఘటన కేవీపీఎస్‌దేనన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు కొనసాగించాలని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పెండింగ్‌లో ఉన్న రుణాలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంత్ కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించారు. నాయకులు బోనాసి శుభాకర్, శ్రీను, కుమారా, రాములు తదితరులు పాల్గొన్నారు.

కుర్చీలు వితరణ

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని కేదారేశ్వర చెన్నకేశవ ఆలయానికి మంగళవారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రూ. 40 వేలు విలువ చేసే 100 కుర్చీలను వితరణ చేశారు. దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం కుర్చీలను అందజేసినట్లు దాతలు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ నారాయణ్‌రెడ్డి, పాపిశెట్టి కుమారస్వామి, దాచేపల్లి కుమారస్వామి, శ్రీనివాసులు, మనోహర్, కరుణాకర్, బాలచంద్రయ్య, దొంతు కుమారస్వామి, బాలకృష్ణ, అర్చకులు శ్రీనివాసశర్మ, నాయకులు అనంతరెడ్డి, శేఖరాచారి పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధే లక్ష్యం

కల్వకుర్తిరూరల్: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని గుండూరు, రఘుపతిపేట గ్రామాల్లో ఆయన పర్యటించారు. రఘుపతిపేటలో హైమాస్ట్ వీధి దీపాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తి అభివృద్ధికి దాదాపు రూ.44 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, వర్గాల భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఆయిల్‌పాంపై అవగాహన

కోడేరు: మండలంలోని జనుంపల్లిలో రైతు వేదిక వద్ద ఆయిల్‌పాం సాగువిధానం, సబ్సిడీపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కొల్లాపూర్ డివిజన్ ఉద్యానవన అధికారి లక్ష్మణ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్ర కార్యవర్గంలో చోటు

కొల్లాపూర్: పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గంలో కొల్లాపూర్ వాసులకు ప్రాధాన్యం లభించింది. ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా అలువాల అర్జున్‌గౌడ్ నియమితులయ్యారు. రాష్ట్ర కార్యవర్గంలో రంగినేని కృష్ణకు స్థానం కల్పిస్తునట్లు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం వారు హర్షం వ్యక్తం చేశారు. పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాంచందర్‌రావు, సురేందర్‌రెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలన



చారకొండ: మండలంలోని సిర్సనగండ్లలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. మండళవారం సిర్సనగండ్లలో దరఖాస్తులదారుల ఇంటికి వెళ్లి వివరాలను సేకరించి యాప్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులు సంబంధిత ప్లాట్ల డాక్యుమెంట్లు, ఈసీలు, సంబంధిత పత్రాలను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చి రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు. అనంతరం అధికారులు గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎంపీఓ నారాయణ, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో యజ్ఞం

తాడూరు: మండలంలోని పాపగల్‌లో ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో భక్తిశ్రద్ధలతో యజ్ఞాలు నిర్వహించారు. మంగళవారం గ్రామానికి చెందిన లింగం దంపతులు యజ్ఞంలో పాల్గొన్నారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

ఇంటింటికీ బీజేపీ సభ్యత్వ నమోదు



పెంట్లవెల్లి: మండలంలోని మాధవస్వామినగర్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు ఆదేశాల మేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్ర ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి బీజేపీ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా భరత్‌చంద్ర మాట్లాడుతూ పేదల సంక్షేమం బీజేపీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రసాద్, మూలె వెంకటేష్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

వర్షం ధాటికి దెబ్బతిన్న వేరుశనగ పంట



బల్మూర్: మండలంలోని గట్టుతుమ్మెన్ శివారులో మంగళవారం కురిసిన వర్షం ధాటికి రైతులు సాగు చేసిన వేరుశనగ పంట వర్షం నీటిలో కొట్టుకుపోయాయి. గ్రామంలోని సుమారు 15 మంది రైతుల వేరుశనగ మొలకలు పూర్తిగా వరదలో కొట్టుకుపోవడంతో నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పంటలను పరిశీలించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

డీఎంకు వినతి



తాడూరు: మండలంలోని బలాన్‌పల్లికి బస్సు సౌకర్యం కల్పించాలని మంగళవారం గ్రామస్తులు డీఎం యాదయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుడు జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నుంచి బలాన్‌పల్లి మీదుగా జడ్చర్ల వరకు ప్రతి రోజు ఉదయం సాయంత్ర బస్సులు నడపాలని డీఎంకు విన్నవించారు. గతంలో రెగ్యులర్‌గా బస్సు నడిచేదని అర్ధాంతరంగా బస్సు నిలిపివేశారని దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతన్నారని వివరించారు. బస్సును పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తిరుపతయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పనుల ప్రణాళికపై అవగాహన

వెల్దండ: జాతీయ ఉపాధి హామీ పథకంలో మంజూరైన పనుల ప్రణాళికపై కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి అవగాహన కల్పించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు, టెక్నికల్ అసిస్టెంట్లకు, ఈసీ, ఏపీఓలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో కూలీలు చేసే పనులకు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రామాల వారికి పనులను ఎంపిక చేసి జాతీయ ఉపాధి హామీ కూలీలతో చేసే పనులను గుర్తించి ప్రతి కూలీకి ఉపాధి కల్పించాలన్నారు. ఉపాధి పథకంలో పనుల వారిగా వచ్చిన డబ్బులకు అంచనా వేసి వివిధ పనులను చేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, రిసోర్స్ పర్సన్‌లు తాహిర్, నరసింహ, ఏపీఓ ఈశ్వర్‌జీ, ఈసీ దేవేందర్‌గౌడ్, కిషన్ తదితరులు ఉన్నారు.

మాలమహానాడు ఐక్యతకు కమిటీల ఏర్పాటు



తాడూరు: మాలమహానాడు ఐక్యత కోసం కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి చింతసత్తి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మాలమహానాడు నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలు పేదలకు అందేవిధంగా కమిటీలు కృషి చేయాలన్నారు. అనంతరం మండల కమిటీని ఎంపికచేశారు. కమిటీ గౌరవ అధ్యక్షుడు వెంకటయ్య, అధ్యక్షుడిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా రమేష్, కురుమయ్య, వేణు, కురుమూర్తి, ప్రధాన కార్యదర్శి, ప్రధాన కార్యదర్శి చింతకురుమూర్తి, మరో 10 మందిని కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో జెట్టి చంద్రయ్య, కురుమయ్య, అర్జున్, కాశీవిశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం అందించాలి

నాగర్‌కర్నూల్(బిజినేపల్లి): హమాలీలకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం తిమ్మాజిపేట మండలంలోని మద్యం డిపోలో పని చేసే హమాలీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కుల కోసం ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేశామని గుర్తు చేశారు. కార్యక్రమంలో హమాలీ కార్మికులు వెంకటయ్య, ఆంజనేయులు, కృష్ణ, మధు, బాలయ్య, రాజు, ఉదయ్, జీవన్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

చారకొండ: శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని మంగళవారం గ్రామానికి చెందిన వైద్యుడు చిల్వేరు శ్రీనివాసులు శ్రీశైలంలోని పద్మాశాలి సత్రం ఆవరణంలో వైద్య శిబిరం నిర్వహించారు.